క్లుప్తంగా

యువత దేశభక్తిని పెంపొందించుకోవాలి

ఊట్కూరు: విద్యార్థులు, యువకులు దేశభక్తిని పెంపొందించుకోవాలని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా రాష్ట్ర నాయకులు ఎం కృష్ణ కోరారు. మంగళవారం బిజ్వార్ ఆజాద్‌చంద్ర శేఖర్ విగ్రహప్రతిష్ఠాపనకు సంఘాల ఆధ్వర్యంలో భూమిపూజ చేశారు. యువత ఆయనను స్ఫూర్తిగా తీసుకొని సమాజసేవలో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు సలీం, అడ్వకేట్ కాలేశ్వర్, వెంకట్‌రెడ్డి, నిర్వాహకులు సిద్దు, అనీల్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

కేవైసీ అప్‌డేట్ చేయించుకోండి

దామరగిద్ద: ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం బ్యాంక్ నందు ఖాతాలు కల్గిన రైతులు తమ బ్యాంక్ ఖతాల కేవైసీని అప్‌డేట్ చేయించుకోవాలని విండో అధ్యక్షుడు ఈదప్ప, పీఏసీఎస్ కార్యదర్శి మురారి తెలిపారు. రుణ ఖాతాలు కల్గిన రైతులు కేవైసీ అప్‌డేట్ చేసుకోవడం వల్ల ప్రభుత్వం అందించే వడ్డీరాయితీ, రుణమాఫీ వంటి ప్రయోజనాలు కల్గుతాయన్నారు. ఖాతాదారులు తమ ఆధార్‌కార్డు, కొత్త పట్టాదారు పాస్‌బుక్, అకౌంట్ నెంబర్ జిరాక్స్‌లను దామరగిద్ద పీఏసీఎస్‌లో అందించాలని కోరారు.

ఓపెన్ స్కూల్ పరీక్షలు ప్రారంభం

నారాయణపేట రూరల్ : సార్వత్రిక విశ్వ విద్యాలయం ద్వారా చదువుకుంటున్న విద్యార్థులకు మంగళవారం వార్షిక పరీక్షలు ప్రారంభం అయ్యాయి. జిల్లా వ్యాప్తంగా ఓపెన్ టెన్త్ కోసం 532 మంది, ఓపెన్ ఇంటర్‌కు 812మంది దరఖాస్తు చేసుకున్నారు. తొలిరోజు పరీక్షకు డీవీఎం, గర్ల్స్ స్కూల్, నారాయణ పాఠశాలల్లో పదో తరగతికి 434 మందిని కేటాయించగా వారిలో 391మంది హాజరయ్యారు. అదేవిధంగా గురుకుల, శ్రీసాయి, లిటిల్‌స్టార్స్, ప్రభుత్వ గ్రౌండ్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన ఇంటర్ పరీక్ష కేంద్రాల్లో 643 మందిని కేటాయించగా 573 మంది హాజరయ్యారు. పట్టణంలోని ఏడు పరీక్ష కేంద్రాలను డీఈఓ లియాకత్‌అలీ, టాస్ జిల్లా కో ఆర్డినేటర్ యాదయ్యశెట్టి పరిశీలించారు.

కొనసాగుతున్న సుందరీకరణ పనులు

నారాయణపేట టౌన్ : జిల్లా కేంద్రంలోని వివేకానంద మున్సిపల్ పార్కు సుందరీకరణ పనులు కొనసాగుతున్నాయి. అంబేడ్కర్ చౌరస్తా నుంచి పాత బస్టాండ్ వరకు రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా పార్కు వద్ద ఉన్న పెద్ద వేప చెట్లను తొలగించకుండా ఈ ప్రదేశంలో ఆహ్లాదకర వాతావరణాన్ని కల్పించేలా పనులు చేపడుతున్నారు. ఇక్కడ ఉన్న పెద్ద చెట్లను కవర్ చేస్తూ వాకింగ్ ట్రాక్ మోడల్‌తో పాటు సేద తీరేందుకు వీలుగా కుర్చీలు, గార్డెన్‌ను వసతులను ఏర్పాటు చేపడుతున్నారు.

ఆర్టిజన్ కార్మికుల సమ్మె

నారాయణపేట టౌన్: విద్యుత్ ఆర్టిజన్ ఉద్యోగులు సమస్యల సాధనే ధ్యేయంగా జిల్లా కేంద్రంలోని మున్సిపల్ పార్కు సమీపంలో నిరవధిక సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా విద్యుత్ కార్మికుల సమ్మెకు బీఎస్పీ నాయకులు మద్దతు తెలిపారు. అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన మాట ప్రకారం సీఎం కేసీఆర్ తక్షణమే విద్యుత్ కార్మికుల డిమాండ్లను పరిష్కరించాలని బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బొదిగెలి శ్రీనివాస్ అన్నారు. అదేవిధంగా కార్మికులు చేపట్టిన సమ్మెకు అండగా ఉంటామని ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి బి. నర్సింహులు అన్నారు. ఉద్యోగుల విషయంలో కర్కశంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఆర్టిజన్ కార్మికుల సమస్యలు పరిష్కరించే వరకు పోరాటం కొనసాగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు మోహన్, అశోక్, హన్మంతు, విద్యుత్ ఆర్టిజన్ వర్కర్స్ పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రం ప్రారంభం

దేవరకద్ర: మండలంలోని బస్వాపూర్‌లో మంగళవారం పీఏసీఎస్ ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాన్ని ఎంపీపీ రమాదేవి ప్రారంభించారు. రైతులకు మద్దతు ధర లభించాలనే ఉద్దేశ్యంతో గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సద్వినియోగం చేసుకోవాలని, దళారులను నమ్మి మోసపోవద్దని కోరారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ రవీందర్‌రెడ్డి, సర్పంచ్ హన్మంతు, నాయకులు వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులకు ఆటల పోటీలు

మహబూబ్‌నగర్ రూరల్: ఆజాదీకా అమృత్ మహోత్సవ కార్యక్రమంలో భాగంగా చిన్నారులకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. మంగళవారం రెడ్‌క్రాస్ ఆశ్రమం, టచ్ హోమ్‌లో పిల్లలు ఆటల పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం డీడబ్ల్యూఓ జరీనాబేగం చిన్నారులకు ఆట వస్తువులు, పండ్లు పంపిణీ చేశారు. మూడు రోజుల పాటు వివిధ పిల్లల రక్షణ గృహాల్లో ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేస్తామని ఈ సందర్భంగా డీడబ్ల్యూఓ తెలిపారు. కార్యక్రమంలో బీఆర్‌బీ కోఆర్డినేటర్ వెంకటమ్మ, డీసీపీఓ నర్మద, బాలల రక్షణ అధికారి రాములు తదితరులు పాల్గొన్నారు.

మలేరియా నివారణే లక్ష్యం



ఊట్కూరులో ర్యాలీ



మరికల్‌లో ప్రతిజ్ఞ చేస్తున్న సిబ్బంది

మద్దూరు: ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల వైద్యారోగ్యశాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో మంగళవారం ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ మద్దూరు పాతబస్టాండ్, కొత్తబస్టాండ్ మీదుగా కొనసాగింది. గ్రామాల్లో కూడా ఈ వ్యాధిపై అవగహన కల్పించినట్లు వైద్యాధికారిణి శ్రీలత పేర్కొన్నారు.

ఊట్కూరు: ప్రపంచ మలేరియా నివారణ దినోత్సవ సందర్భంగా మంగళవారం వైద్య సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. అనంతరం మలేరియాపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ సూర్యప్రకాష్‌రెడ్డి, డా. హబీబ్, వైద్య సిబ్బంది విజయ్‌కుమార్, మణిమాల, శ్రీనివాస్, దివ్య తదితరులు పాల్గొన్నారు.

మరికల్: మండల పీహెచ్‌సీ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా ప్రపంచ మలేరియా నివారణ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. డాక్టర్ రాఘవేంద్రరెడ్డి, ఎంపీటీసీ గోపాల్, ఎంపీఓ బాలజీ, సిబ్బంది అరవింద్, బస్వరాజ్, వెంకటేష్, శ్రీనివాస్‌రావు పాల్గొన్నారు.

మాగనూర్: మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో స్థానిక మంగళవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి రంజిత్‌కుమార్ మాట్లాడారు. సూపర్‌వైజర్‌లు యాదమ్మ, సాయిబాబా, వేంకటేష్‌గౌడ్, అజయ్, గోపాలకృష్ణ, ఏఎన్‌ఎంలు సుధ, వరలక్ష్మి, ఆశ కార్యకర్తలు రేణుక, సరిత తదితరులు పాల్గొన్నారు.



మద్దూరులో ర్యాలీ నిర్వహిస్తున్న సిబ్బంది



మాగనూర్‌లో..

ఒంటి కాలుపై నిలబడి దీక్ష



మక్తల్‌లో ఒంటికాలుపై దీక్ష చేస్తున్న నాయకులు

మక్తల్: పట్టణంలో వీఏఏల నిరవధిక సమ్మె కొనసాగుతోంది. మంగళవారం వీఏఏలు ఒంటి కాలుపై నిలబడి నిరసన చేపట్టారు. తమ సమస్యలు పరిష్కరించే వరకు పోరాటం ఆగదన్నారు. కార్యక్రమంలో జ్యోతి, చంద్రకళ, వెంకట్‌రాములు, బాలయ్య, రాంరెడ్డి, రాజు, రాము, సంతోష, శమంతకమణి, రాధమ్మ, వెంకటేష్, విజయలక్ష్మి పాల్గొన్నారు.

కలెక్టర్‌కు వినతి

మాగనూర్: వీఏఏలు చేపట్టిన సమ్మెకు మంగళవారం మండల బీఎస్పీ నాయకులు మద్దతు పలికారు. మండల పర్యటనకు వచ్చిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షకు వారి సమస్యలు పరిష్కారించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. అంతకుముందు వీఏఏలు ఒంటికాలిపై నిలబడి సమ్మె నిరసన చేపట్టారు. బీఎస్పీ జిల్లా నాయకులు వెంకటేష్, నరేందర్, బాబు, రవి, విష్ణు, సూర్యనారాయణ పాల్గొన్నారు.

అంగన్‌వాడీలకు గ్రాట్యూటీ అమలు చేయాలి



మక్తల్: అంగన్‌వాడీలకు గ్రాట్యూటీ అమలు చేయాలని సీఐటీయూ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలో ఐసీడీఎస్ కార్యాలయంలో సిబ్బందికి వినతి పత్రం అందజేశారు. కోర్టు తీర్పు ఇచ్చి సంవత్సరం దాటినా నేటి వరకు అమలుకు నోచుకోవడం లేదని వాపోయారు. కార్యక్రమంలో మాగనూర్ మండల నాయకులు ఆంజనేయులు, మంజుల, చంద్రకళ, రాధిక, రాజేశ్వరీ, కల్పన, శివకుమారి, తదితరులు పాల్గొన్నారు.

సీఈఐఆర్ టెక్నాలజీతో సెల్‌ఫోన్ల పట్టివేత



నారాయణపేట రూరల్/ మరికల్ : ఇటీవల నూతనంగా అందుబాటులోకి వచ్చిన సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ (సీఈఐఆర్) టెక్నాలజీని ఉపయోగించి మంగళవారం జిల్లాలో మిస్ అయిన రెండు మొబైల్ ఫోన్లను పోలీసులు పట్టుకున్నారు. ఎస్పీ ఎన్.వెంకటేశ్వర్లు తెలిపిన వివరాల ప్రకారం.. మరికల్‌కు చెందిన భాస్కర్‌యాదవ్ సెల్‌ఫోన్ దొంగతనానికి గురయ్యింది. దీంతో పోలీసులను ఆశ్రయించాడు. ఐటీకోర్ టీమ్ సహాయంతో కొత్త టెక్నాలజీ ఆధారంగా ఫోన్‌ను గుర్తించి బాధితుడికి ఎస్పీ చేతుల మీదుగా అందించారు. అదేవిధంగా నారాయణపేటలో బీఆర్‌ఎస్ పార్టీ మీటింగ్‌కు హాజరైన మార్కెట్ చైర్‌పర్సన్ జ్యోతి ఫోన్, బ్యాగు , పర్సు పోగొట్టుకోవడంతో అప్రమత్తమైన సీఐ రవిబాబు, ఎస్‌ఐ సురేష్ ఆదేశాలతో ఐటీ కోర్ టీమ్ 15 నిమిషాల్లో గుర్తించారు. వెంటనే ఆమె భర్తకు అందించారు. ఎవరైన సెల్ పోతే ఈ టెక్నాలజీతో వీలైనంత తొందరగా గుర్తించి అందిస్తామని చెప్పారు.

నిరుద్యోగ మార్చ్‌కు తరలిన నాయకులు



జిల్లా కేంద్రం నుంచి..



గున్ముక్ల నుంచి తరలివెళ్తున్న నాయకులు

నారాయణపేట రూరల్ : నిరుద్యోగ మార్చ్‌కు మంగళవారం పెద్ద ఎత్తున బీజేపీ నాయకులు, యువకులు తరలివెళ్లారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఏళ్ల తరబడి ఉద్యోగ నియామకాలు లేక ప్రతి ఇంట్లో యువత ఖాళీగా ఉంటున్నారని, తల్లిదండ్రులకు భారంగా మారామని బాధ పడుతున్నారని వాపోయారు.

నారాయణపేట టౌన్: మహబూబ్‌నగర్ జిల్లాలో మంగళవారం నిర్వహించిన నిరుద్యోగ మార్చ్‌కు జిల్లాకేంద్రం నుంచి బీజేపీ నాయకులు తరలివెళ్లారు. వారిలో జిల్లా లీగల్ కన్వీనర్ నందు నామాజీ తదితరులు ఉన్నారు.

ధన్వాడ: మండలంలోని గున్ముక్ల, పాతపల్లి, మంత్రోనిపల్లి, ధన్వాడ నుంచి బీజేపీ పార్టీ కార్యకర్తలు, నాయకులు నిరుద్యోగ మార్చ్‌కు తరలివెళ్లారు. మండల అధ్యక్షుడు మాకం సురేందర్, గోవర్ధన్‌గౌడ్, మల్లయ్య, రాంచంద్రయ్య తదితరులు ఉన్నారు.

నర్వ: మండలం నుంచి తరలివెళ్లిన వారిలో బీజేవైఎం జిల్లా ఉపాధ్యాక్షుడు రవికుమార్, ఇతర నాయకులున్నారు.

బీఆర్‌ఎస్‌తోనే తెలంగాణ అభివృద్ధి



ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి దంపతులను సన్మానిస్తున్న నాయకులు



నర్వలో బైక్ ర్యాలీ



మాగనూర్‌లో..

సాక్షి నెట్‌వర్క్ : బీఆర్‌ఎస్‌తోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యపడిందని ఎంపీపీ అమ్మకోళ్ల శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్‌ఎస్ పేట మండల అధ్యక్షుడు వేపూరిరాములు అన్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో ఆ పార్టీ నాయకులు బీఆర్‌ఎస్ ఆవిర్భావ సంబరాలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. అప్పక్‌పల్లి, కోటకొండ గ్రామాల్లో జరిగిన కార్యక్రమాల్లో వారు పాల్గొని గులాబి జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. ఆయా కార్యక్రమాల్లో సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మహేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం నర్వ మండల కేంద్రంలో పార్టీ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. బైక్ ర్యాలీని నిర్వహించారు. ఎంపీపీ జయరాములు శెట్టి, వైస్ ఎంపీపీ వీణావతి, విండో వైస్ చైర్మన్ లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.

- మక్తల్‌లో జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ వనజ, మాజీ మార్కెట్ చైర్మన్ నర్సింహాగౌడ్, రాజేష్‌గౌడ్, మండల అధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.
- మద్దూరు, కొత్తపల్లి మండలాల్లో జరిగిన వేడుకల్లో మద్దూరు మండల అధ్యక్షుడు వెంకటయ్య జెండావిష్కరణ చేశారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.
- పేట మున్సిపాలిటీలో జరిగిన వేడుకల్లో వైస్ చైర్మన్ హరినారాయణ భట్టడ్, 17వ వార్డు అభివృద్ధి కమిటీ సభ్యులు, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.
- మరికల్ మండలంలోని పెద్దచింతకుంట, తీలేర్, ఎలిగండ్ల, పస్పుల, మాధవరం గ్రామాల్లో మంగళవారం నిర్వహించిన వేడుకల్లో సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, విండో అధ్యక్షుడు రాజేందర్‌గౌడ్, మల్లేష్, కేశవులు, మహేశ్వర్‌రెడ్డి, భగవంత్‌రెడ్డి పాల్గొన్నారు.
- మక్తల్ పట్టణంలో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి కార్యకర్తల సమావేశంలో మక్తల్ మార్కెట్ మాజీ చైర్మన్ నర్సింహాగౌడ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి దంపతులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కావాలి తాయప్ప, కృష్ణయ్యగౌడ్, బండారి ఆనంద్, జుట్లశంకర్, చెన్నయ్యగౌడ్, తదితరులు పాల్గొన్నారు.
- ఊట్కూరులో నిర్వహించిన ఆవిర్భావ వేడుకల్లో పట్టణ అధ్యక్షుడు వెంకటేష్‌గౌడ్, ఎంపీపీ ఎల్కోటి లక్ష్మి, సర్పంచ్ సూర్యప్రకాష్‌రెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షుడు బాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.
- ధన్వాడలో పట్టణ అధ్యక్షుడు నర్సిములు ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొండారెడ్డి, నాయకులు చంద్రశేఖర్, శివరెడ్డి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.
- దామరగిద్ద మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో వేడుకలు నిర్వహించారు. మండల అధ్యక్షుడు ఆశన్న, కార్యదర్శి శరణప్ప, ఎంపీపీ నర్సప్ప, విండో అధ్యక్షుడు ఈదప్ప తదితరులు పాల్గొన్నారు.
- మాగనూర్: నియోజకవర్గ స్థాయి బీఆర్‌ఎస్ సమావేశానికి మండల నాయకులు భారీగా తరలివెళ్లారు. మండల అధ్యక్షుడు ఎల్లారెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ భవనానికి భూమిపూజ



భూమిపూజ చేస్తున్న సర్పంచ్

ఊట్కూరు: మండలంలోని బిజ్వార్‌లో మంగళవారం గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి సర్పంచ్ సావిత్రమ్మ భూమిపూజ చేశారు. ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి చొరవతో భవనానికి రూ. 20లక్షలు మంజూరు అయ్యాయని అన్నారు. ఎంపీటీసీ హనుమమ్మ, సింగిల్‌విండో డైరెక్టర్ దేవమ్మ, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంపై అవగాహన



ఊట్కూరు: ఎర్గట్‌పల్లి అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం ప్రీస్కూల్‌డే నిర్వహించారు. పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. సర్పంచ్ మల్లికార్జున్ మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు ఆకుకూరలు, పాలు, పండ్లు, మొలకెత్తిన విత్తనాలను విధిగా తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ గీత, అంగన్‌వాడీ టీచర్ సావిత్రిబాయి, తదితరులు పాల్గొన్నారు.

వైద్య శిబిరం ఏర్పాటు

ఊట్కూరు: మండలంలోని అవుసలోనిపల్లి లో మంగళవారం కార్మికశాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. కార్మికులందరికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. పెద్దజట్రం, బిజ్వార్, కొత్తపల్లి, పాతపల్లి, నిడుగుర్తి తదితర గ్రామాల నుంచి 120 కార్మికులు వైద్య పరీక్షలు చేయించుకున్నారు. కార్మిక శాఖ అధికారి రాజ్‌కుమార్, సంఘం నాయకులు చెన్నప్ప, వైద్యబృందం తదితరులు పాల్గొన్నారు.



జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలి



మాట్లాడుతున్న నాయకులు

మరికల్: మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటుకు ఎమ్మెల్యే చర్యలు తీసుకోవాలని స్వేరో సర్కిల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు లక్ష్మణ్ అన్నారు. మరికల్‌లో ఆయన మంగళవారం విలేకర్లతో మాట్లాడారు. మండల కేంద్రంలో రెండు ఉన్నత పాఠశాలలు ఉన్నప్పటికీ ఇక్కడ జూనియర్ కళాశాల లేకపోవడంతో ఇతర పట్టణాలకు విద్యార్థులు వెళ్లి చదువుకోవడం వల్ల అదనపు ఆర్థిక భారం పడుతుందన్నారు. చంద్రయ్య, రమేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

డీలర్ల సమస్యలు పరిష్కరించాలి



మరికల్‌లో ప్రతిజ్ఞ చేస్తున్న డీలర్లు

మరికల్: రాష్ట్ర ప్రభుత్వం కాల రాస్తున్న రేషన్ డీలర్ల హక్కులను సాధన కోసం పోరాటం చేయాల్సిన సమయం వచ్చిందని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం మరికల్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ఈ నెల 27 మహబూబ్‌నగర్‌లో సమ్మేళనం చేపట్టనున్నట్లు వివరించారు. ఉద్యమ కార్యచరణ ప్రకటించి జూన్ నుంచి రేషన్‌దుకాణాలను బంద్ చేసి సమ్మెబాట పట్టాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెంకట్రాములు, మండల అధ్యక్షుడు ముకుందారెడ్డి, జనార్దన్, నారాయణ, రాజేశ్వర్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, నర్సిములు పాల్గొన్నారు.

మరికల్: రాష్ట్ర ప్రభుత్వం రేషన్ డీలర్లకు గౌరవ వేతనం ఇవ్వాలని, సమస్యలు పరిష్కరించాలని ఆ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం మరికల్‌లో ప్రతిజ్ఞ చేశారు. మండల సంఘం అధ్యక్షుడు ముకుందారెడ్డి, కారదర్శి జనార్దన్, తిరుపతిరెడ్డి, నర్సిములు, రాజేశ్వర్‌రెడ్డి, చంద్రశేఖర్, నాగరాజ్, నారాయణ, సత్యరెడ్డి, రాంరెడ్డి, రామచంద్రి, మహేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో గజలమ్మ జాతర



జాతరలో పాల్గొన్న భక్తులు

దామరగిద్ద: మండలంలోని బాపన్‌పల్లిలో వెలసిన గజలమ్మ మాత జాతర ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో మంగళవారం నిర్వహించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మేళతాళాలతో పల్లకీ సేవ నిర్వహించారు. సర్పంచ్ సత్యమ్మ, ఎంపీటీసీ లక్ష్మి చంద్రశేఖర్, నాయకులు తిప్పణ్ణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు అమ్మవారి ఊరేగింపులో పాల్గొన్న భక్తులుకుంభం శివకుమార్‌రెడ్డి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వెంట పార్టీ కార్యకర్తలు అభిమానులు ఉన్నారు.

బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

కృష్ణా: మురహర్‌దొడ్డిలో మంగళవారం సాయంత్రం నిర్వహించిన బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే చిట్టె రామ్మోహన్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం సాయంత్రం ఇదే గ్రామంలో పిడుగుపాటుకు గురైన బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. సర్పంచ్ దేవేంద్రప్ప, బీఆర్‌ఎస్ నాయకులు మడుగు పాల్గొన్నారు. అదేవిధంగా పిడుగుపాటుకు గురై చికిత్స పొందుతున్న బాధిత కుటుంబాన్ని బీజేపీ నాయకుడు కొండయ్య మంగళవారం సాయంత్రం పరామర్శించారు. ,మండల నాయకులు సోమశేఖర్‌గౌడ్, జయానంద్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

ఎల్లమ్మకు బోనాలు

మక్తల్: గుడిగండ్లలో ఎల్లమ్మ దేవతకు గ్రామస్తులు మంగళవారం బోనాలు సమర్పించారు. ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు

'పోలీసులపై చేయి చేసుకోవడం సరికాదు'



మాట్లాడుతున్న శ్రీహరి

మక్తల్: ప్రజల రక్షణ కోసం పని చేస్తున్న పోలీసులపై వైఎస్సార్‌టీపీ అధ్యక్షురాలు షర్మిల చేయిచేసుకోవడం సరికాదని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు వాకిటి శ్రీహరి అన్నారు. మంగళవారం మక్తల్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. మహిళా ఎస్‌ఐని నెట్టడం , దురుసుగా ప్రవర్తించడం సరికాదని, తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. పద్ధతి మార్చుకోవాలని అన్నారు. పట్టణ అధ్యక్షుడు రవికుమార్, నర్సిములు, హన్మంతు, రాజుల, రామలింగం, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

పాలిసెట్ ప్రీ మోడల్ టెస్ట్

ధన్వాడ: మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మంగళవారం నీడ ఆధ్వర్యంలో పాలిసెట్ ప్రీ మోడల్ టెస్ట్ నిర్వహించారు. మొత్తం 57 మంది విద్యార్థులు పాల్గొన్నారు. హెచ్ఎం రమేష్‌శెట్టి ఈ సందర్భంగా మాట్లాడారు. పాలిసెట్ పరీక్షకు సంబంధించి పలు సూచనలు చేశారు. ఉపాధ్యాయులు లక్ష్మణ్, నరేందర్ తదితరులు ఉన్నారు.